క్లుప్తంగా

జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌కు దరఖాస్తుల స్వీకరణ

నాగర్‌కర్నూల్ రూరల్: గత నెల 16 నుంచి 21 వరకు మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులు వచ్చే నెల 2 వరకు జిల్లాస్థాయి పోటీలకు దరఖాస్తు చేసుకోవాలని డీవైఎస్‌ఓ సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర విభాగాల్లో ప్రతిభ కనబర్చి దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు.

ఎంఈఓ ఆకస్మిక తనిఖీ



లింగాల: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ ఆకస్మికంగా సందర్శించారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, తాజా కూరగాయలను వాడాలని, రాగిజావను నిర్ణీత సమయంలో విద్యార్థులకు ఇవ్వాలని సూచించారు. విద్యార్థులలో విద్యా సామర్థ్యాలను పెంచాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. అదేవిధంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో ఎంఈఓ హాజరయ్యారు. కార్యక్రమంలో సీఆర్పీ హరిలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

తాడూరు: సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాస్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన జనరల్ బాడి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. అచ్చంపేటలో ఈ నెల 14, 15 తేదీలలో మహాసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కాశన్న, నాయకులు ఆంజనేయులు, శ్యాంసుందర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరచిపోలేం



కొల్లాపూర్: పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరచిపోలేమని మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు అన్నారు. ప్రజాపాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశారు. కార్మికులకు చైర్‌పర్సన్ పీపీఈ కిట్లు అందజేశారు. అనంతరం కార్మికులను శాలువాలతో సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్, మున్సిపల్, మెప్మా సిబ్బంది ఉన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

తాడూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అగ్ని ప్రమాదాలు వాటి నివారణపై అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి సిబ్బంది ద్వార అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు వాటి నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అనుకోకుండా ప్రమాదాలు జరిగితే ఏ విధంగా నివారించవచ్చో వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్పీ నాయకుల రిలే నిరాహార దీక్షలు

నాగర్‌కర్నూల్‌రూరల్: స్థానిక పాత కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కొక్కు సురేష్ మాట్లాడుతూ విద్య, వైద్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో నిరంజన్, జనార్దన్‌రెడ్డి, వీరయ్య, బాలరాజు, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల వినతి

దోమలపెంట: బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం ఈగలపెంట, దోమలపెంట ప్రాంతాల్లో పని చేస్తున్న ఆశావర్కర్లు మెడికల్ ఆఫీసర్ కీర్తనమానసకు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల విధులు, లెప్రసి సర్వే, పల్స్ పోలియో విధులకు సంబంధించి డబ్బులు ఇవ్వలేదని వివరించారు. ఆశావర్కర్లు రాజ్యలక్ష్మి, చంద్రకళ, కమల, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ

చారకొండ: మండలంలోని జూపల్లిలో ఆంద్రె వెంకటయ్య నివాసంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణ మార్మోగింది.

ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి



నాగర్‌కర్నూల్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సబిత

నాగర్‌కర్నూల్ క్రైం: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని సీనియర్ సివిల్ జడ్జి సబిత అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. న్యాయవాదులు ఎం మధుసూదన్ రావు, శ్యాం ప్రసాద్ రావు, డీబీ రామచందర్, ఎంఈఓ భాస్కర్ రెడ్డి, జీహెచ్ఎం లత, వెంకటయ్య పాల్గొన్నారు.

శ్రీవాణి విద్యానిలయంలో..

కొల్లాపూర్: పట్టణంలోని శ్రీవాణి విద్యానిలయంలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. పలువురు దివ్యాంగులను టీపీసీసీ సభ్యులు రంగినేని జగదీశ్వరుడు సన్మానించారు.

ప్లేట్స్, పెన్నులు పంపిణీ

తిమ్మాజిపేట: స్థానిక మండల రీసోర్స్ కేంద్రంలో దివ్యాంగుల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు ప్లేట్స్, పెన్నులు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఎంఈఓ సత్యనారాయణశెట్టి, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థులు ర్యాలీ

తెలకపల్లి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా, నెహ్రూ చౌరస్తా, బస్టాండ్ కూడలి మీదుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్సీ భవనంలోని భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు క్రీడా పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలకు తహసీల్దార్ ఎండీ జాకీర్‌అలీ, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డిలు బహుమతులు అందజేశారు.

దివ్యాంగులు నిరుత్సాహపడొద్దు

ఉప్పునుంతల: మండలంలోని జప్తీసదగోడు ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం జ్యోతి మాట్లాడుతూ దివ్యాంగులు నిరుత్సాహ పడొద్దన్నారు.

బల్మూర్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణంలో ఆయా గ్రామాల దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారికి ఎంఈఓ విష్ణుమూర్తి బహుమతులను అందజేశారు.

ఆటల పోటీలు..

వెల్దండ: ఎమ్మార్సీ కార్యాలయంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు. బహుమతులను ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు అందజేశారు.

బహుమతులు అందజేత

అమ్రాబాద్: స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఐఈఆర్‌పీ ఆధ్వర్యంలో వైకల్య, సాధారణ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మండల విద్యాధికారి బాలకిషన్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణించాలి

కోడేరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈఓ భాస్కర్‌శర్మ బహుమతులు అందజేశారు. దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు.



కొల్లాపూర్‌లో..



బల్మూర్‌లో



కోడేరులో..

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



కార్మికులకు కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ ఆవరణలో వివిధ సంఘాలకు రూ.3. 86 కోట్ల నిధుల రుణాలకు సంబంధించిన చెక్కును ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో జిల్లా కేంద్రంలో 550 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామన్నారు. మున్సిపల్ సిబ్బందికి సేఫ్టీ దుస్తులను పంపిణీ చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి కార్మికుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్‌కల్పన, కమిషనర్ నరేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంపై రగడ

మున్సిపల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వివాదానికి దారితీసింది. ఫ్లెక్సీలో ఎమ్మెల్యే ఫొటో లేకపోవడంపై కాంగ్రెస్ కౌన్సిలర్లు కమిషనర్ నరేష్‌బాబును నిలదీశారు. ఎమ్మెల్యే ఫొటో లేకుండా ఫ్లెక్సీ ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ఇంకోసారి పొరపాటు లేకుండా చూసుకుంటామని కమిషనర్ చెప్పడంతో శాంతించారు.

అన్ని కాలనీలలో సీసీ రహదారులు.

మునిసిపాలిటీలోని అన్ని కాలనీలకు సీసీ రోడ్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ స్వప్న హరిహరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కౌన్సిలర్లు తీగల సునీంద్ర, బచ్చన్న యాదవ్, జక్కరాజు, కావలి శీను, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీపీఓ రామ్మోహన్

బల్మూర్: విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ కోరారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ కార్యదర్శుల రివ్యూ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. పంచాయతీల్లో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. సర్పంచ్‌ల ఎన్నికల దృష్ట్యా పోలింగ్ కేంద్రాలను గుర్తించి సిద్ధంగా ఉంచాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వేను వంద శాతం పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ వెంకటప్రసాద్, ఎంపీడీఓ రాఘవులు, ఎంపీఓ నర్సిరెడ్డి,, మండలంలోని కార్యదర్శులు పాల్గొన్నారు.

అంటరానితనం అమానుషం



ర్యాలీ నిర్వహిస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

తాడూరు: రాష్ట్రంలో అంటరానితనం, కులవివక్షత ఇప్పటికి కొనసాగడం అమానుషమని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు భరత్ అన్నారు. మంగళవారం మండలంలోని ఆకునెల్లికుదురులో డీహెచ్‌పీఎస్ ప్రదర్శన కమిటీ ర్యాలీ నిర్వహించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా ప్రదర్శన చేపట్టారు. ప్రధాన కూడలిల వద్ద సభ నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం భరత్ మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం మండలంలోని ఏదో ఒక గ్రామంలో అస్పృశ్యత నిర్మూలన కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రతి నెల చివరి రోజు పౌరహక్కుల దినాన్ని ఏర్పాటు చేసి అంటరానితనంపై అధికారులు అవగాహన కల్పించాలన్నారు. దళిత వాడల అభివృద్ధి, స్మశాన వాటికల నిర్మాణం, దళితులకు భూపంపిణీ, ఎస్సీ కార్పొరేషన్ ద్వార రుణాలు, సబ్సిడీ ద్వార వాహనాలను ఇచ్చి దళితులను ఆదుకోవాలన్నారు. నాయకులు బాలు, శాంతయ్య, నాగయ్య, కృష్ణయ్య, భగవంత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

కొల్లాపూర్: అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తై సంవత్సరం అయిన సందర్భంగా పట్టణంలోని పలు విద్యాసంస్థల్లో భజరంగ్‌దళ్ నాయకులు విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు చేయించారు. పట్టణంలోని గాయత్రి జూనియర్ కళాశాల, సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ సుంకరి పురేందర్ మాట్లాడుతూ హిందువులు ఐక్యతగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇతర దేశాలలో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అమర్‌నాథ్, శివ, మహేష్, రవి, భాను, ఆది, గణేష్, చిన్న తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఏఈకి సన్మానం

తిమ్మాజిపేట: ఇటీవల విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్‌గా బాధ్యతలు తీసుకున్న ప్రవీణ్‌కుమార్‌ను మంగళవారం మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ కాంట్రాక్టర్లు, నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. సబ్ ఇంజనీర్, తరుణ్, సింగిల్ విండో డైరెక్టర్ శ్రీరాములు, కాంట్రాక్టర్లు శ్రీనివాస్, శ్రావణ్‌కుమార్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలుశిక్ష

నాగర్‌కర్నూల్ క్రైం: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్‌ఐ గోవర్ధన్ మంగళవారం తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రానికి చెందిన రాంబాబు ఈ నెల 1న మద్యం తాగి వాహనం నడుపుతుండగా పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డాడు. మంగళవారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రాంబాబుకు రూ 2వేల జరిమానా, రెండురోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.

నేడు ప్రజాపాలన విజయోత్సవాలు

మన్ననూర్: స్థానిక అటవీశాఖ చెక్‌పోస్టు సమీపంలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తునట్లు అటవీశాఖ డీఆర్‌ఓ రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ హాజరై చింకార హాల్ వద్ద అంబులెన్స్ వాహనం, కుట్టుమిషన్లు, ఫైర్ బ్రోయర్లలను ప్రారంభించనునట్లు పేర్కొన్నారు. డీఎఫ్‌ఓ రోహిత్ రెడ్డి, అధికారులు హాజరవుతారని తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఎంపిక

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని మ్మాజిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని సరిత ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో పునరుత్పాదక వనరులు అనే అంశంపై ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా మంగళవారం విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయులు, అధికారులు అభినందించారు.

మహిళాసంఘాలకు రూ.కోటి మంజూరు

కొల్లాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘాలకు రూ.1.36 కోట్ల నిధులు మంజూరైనట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ మేకల రమ్యానాగరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో చెక్కులను మెప్మా అధికారులతో కలిసి మహిళా సంఘాలకు ఆమె అందజేశారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వయం శక్తితో ఎదగాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసన్ తదితరులు ఉన్నారు.

సగర సంఘం మండల కమిటీ ఎన్నిక

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో సగర సంఘం మండల కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నీరడి శంకర్‌సాగర్, ఉపాధ్యక్షుడిగా గుంటి సాయిప్రకాష్, కొమ్ముల చిత్రనాథ్‌సాగర్, కార్యదర్శిగా యాదగిరిసాగర్, సహాయ కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా మోహన్‌సాగర్, కార్యవర్గ సభ్యులుగా రేణయ్య, వెంకటేష్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నీరడి యాదగిరి, బాలస్వామి, శివశంకర్, వెంకటయ్య, తిరుపతయ్య, మోహన్, శ్రీశైలం, సాయిబాబు, లక్ష్మయ్య, కురుమయ్యలు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వరంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి దాతల సహకరిస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తికి చెందిన వల్లూరు విజయలక్ష్మి, నర్సింహారెడ్డి దంపతుల జ్ఞాపకార్థకంగా నిత్యాన్నదానం కోసం రూ. 25 వేలు అందించారు. అంతకుముందు ఆలయంలో వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉపాధి



సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు అధికంగా ఉంటాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు కంప్యూటర్ విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ఇంటిగ్రేటింగ్ మోడల్ పాఠశాలలను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. మోడల్‌స్కూల్‌లో నెలకొన్న భోజనాల సమస్య, రంగులను వేయించాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరారు. అనంతరం విద్యార్థులు ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు మెంబర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, నాయకులు సంజీవ్‌కుమార్, మట్ట వెంకటయ్యగౌడు, పర్వత్‌రెడ్డి, కృష్ణముదిరాజ్, ప్రిన్సిపాల్ శ్రీధర్, ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎస్‌ఐ కురుమూర్తి, తదితరులు ఉన్నారు.

ఎల్‌ఓసీ చెక్కు పంపిణీ

మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి మేముల లక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2.50 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు మంగళవారం హైదరాబాదలోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేశారు.

శ్రీకాంతాచారికి ఘన నివాళి



కోడేరులో శ్రీకాంతాచారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా తెలంగాణ మలిదశ అమరవీరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కొల్లాపూర్ పీజీ కళాశాల విద్యార్థులు, లింగాల, పెద్దకొత్తపల్లిలో విశ్వబ్రాహ్మణులు, వెల్దండ, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లింగాలల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మౌనం పాటించారు. విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు. కోడేరులో శ్రీకాంతాచారి విగ్రహానికి కోఆప్షన్ మాజీ మెంబర్ అబ్దుల్ ఖరీం పూలమాల వేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం



విద్యార్థినులతో మాట్లాడుతున్న నాయకులు

కొల్లాపూర్: విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని బీఆర్‌ఎస్‌వీ జిల్లా ఇన్‌చార్జ్ నవీన్‌చంద్రారెడ్డి, నాయకులు డి.శేఖర్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని ఎస్సీ గురుకుల పాఠశాల, కేజీబీవీలను వారు సందర్శించారు. వసతీగృహాల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులు మృతిచెందుతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఏడాదిలో 48 మంది విద్యార్థులు మృతిచెందారని వివరించారు. కాంగ్రెస్ పాలనలో ఫుడ్‌పాయిజన్‌లు నిత్యకృత్యంగా మారాయని విమర్శించారు. గత బీఆర్‌ఎస్ పాలనలో గురుకులాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ప్రస్తుతం విద్యార్థులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ఉన్నారు.

తవ్వకాలను అడ్డుకున్నందుకే అక్రమ అరెస్ట్

బల్మూర్: మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాలను అడ్డుకుంటున్నందుకే కుట్ర పూరితంగా గ్రామానికి చెందిన దళితుడైన దేవస్వామిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు పంపించారని పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య, ఆయా ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మైలారం గ్రామానికి చెందిన దేవస్వామిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలుకు తరలించడం దారుణమన్నారు. కొన్ని రోజుల కిందట గ్రామానికి చెందిన రాజురెడ్డి, దేవస్వామిలు గుట్టపై ఘర్షణ పడి దాడులు చేసుకున్నారు. ఇరువురు ఫిర్యాదు చేసినా కేవలం దేవస్వామిపై కేసు పెట్టి జైలుకు తరలించారని ఆరోపించారు. దీని వెనక కుట్ర దాగి ఉందన్నారు. పారదర్శకంగా విచారణ చేసి పోలీసులు రాజురెడ్డిపై కూడా కేసు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పంబలి బాలయ్య, కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, మైలారం గుట్ట పరిరక్షణ సమితి అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పాలమూరు అధ్యయన వేదిక నాయకులు గాజుల లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

చారకొండ: చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్‌ఐ శంషుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఆవరణంలో కమ్యూనిటీ పోలీసింగ్, సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు చెప్పొద్దన్నారు. హెడ్ కానిస్టేబుల్ తిరుమల్‌రావు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

తిమ్మాజిపేట: మండలంలోని ఆయా గ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ సత్యనారాయణ శెట్టి కోరారు. మండల కేంద్రంలోని రీసోర్స్ కేంద్రంలో మంగళవారం మండలంలోని హెచ్ఎంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీడీఓ లక్ష్మీదేవి, డీఈ జవహర్‌బాబు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

వేతనాలు విడుదల చేయాలని వినతి



కోడేరు: మండలంలో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్ల వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ శ్రావణ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి నర్సింహ్మా మాట్లాడుతూ వేతనాలను విడుదల చేయకుంటే ధర్నా చేపడుతామని హెచ్చరించారు.

అథ్లెటిక్స్‌లో రాణించిన విద్యార్థికి సన్మానం

అచ్చంపేట రూరల్: రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్‌లో నల్లమల విద్యార్థి సత్తాచాటాడు. పట్టణంలోని ఎంఎస్ఎన్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతున్న శివరామకృష్ణ ఈ నెల 1, 2 తేదీలలో మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన 10వ తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలలో వెండి పతకం సాధించాడు. జూనియర్ విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చాడు. ఈ మేరకు మంగళవారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, స్కూల్ డైరెక్టర్ సీఎం రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థి శివరామకృష్ణను సన్మానించారు. అలాగే రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొన్న హర్షవర్ధన్, భాగ్యలక్ష్మిని అభినందించారు.

పాడి సంపదను కాపాడుకుందాం



ఊర్కొండలో పాల్గొన్న వైద్యులు తదితరులు

కల్వకుర్తిరూరల్: పాడి సంపదను కాపాడుకుందామని జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, మార్చాల విజయ డెయిరీ చైర్మన్ శ్రీశైలంలు కోరారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నాగరాజు, తలసాని కృష్ణారెడ్డి, రామచంద్రయ్యగౌడ్, బాలయ్య, రాంరెడ్డి, రవిగౌడ్, శ్యాంసుందర్‌రెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం ఏర్పాటు

ఊర్కొండ: మండలంలోని ఊర్కొండపేటలో విజయ డెయిరీ ఆధ్వర్యంలో మంగళవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. శిబిరంలో పశువులకు గర్భకోశ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేశారు. ఇన్‌చార్జ్ వైద్యుడు రమణ, విజయ డెయిరీ డీఈ ధనరాజ్, డా రాజేష్, నాగరాజ్, శివ, శ్యామ్, వెంకటేష్, ప్రవీణ్ పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.